
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 3 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# ఒక్క ఛాన్స్?



**ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో నేతలు**

**ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ**

**నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం**

**అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట**

**ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో వెళ్ళి కలుస్తున్నారు.**

అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్

త్వరలోనే కేబినెట్ విస్తరణ జరగబోతున్నందున? ఆశావహులంతా? ఎవరికి వారు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇప్పుడు గనుక కేబినెట్ బెర్త్ దక్కుంటే? ఇక ఈ టర్మ్‌లో ఛాన్స్ ఉండబోదని, ఆ తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో? ఉండేదెవరో ఊడేదెవరూ అనుకుంటూ? గాడ్ ఫాదర్స్‌ని ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఇక మనసులో పెట్టుకుంటే కుదరదు. ఎక్కడో ఒకచోట పెద్దలకు చెప్పుకుని మంత్రి పదవి కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలని ఎక్కువ మంది డిసైడయ్యారట. మరోవైపు ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ వరుసగా రాష్ట్ర పార్టీ నేతలతో భేటీ అవుతున్నారు. నేతలతో ముఖాముఖి చర్చలు జరపడంతో? నాయకులు కొంత స్వేచ్ఛగా ఇంచార్జ్ దగ్గర తమ గోడు వెళ్ళబోసుకుంటున్నట్టు సమాచారం. అలాగే తమ మనసులోని కోరికల చిట్టా విప్పుతున్నారట. ఎమ్మెల్సీలకు మీనాక్షి నటరాజన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో?వెళ్ళి కలుస్తున్నారు. కొందరు నేతలు డిసిసి అధ్యక్ష పదవులు అడిగితే? మరికొందరు మంత్రి పదవుల్ని కోరుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆదివారంనాడు ఇన్చార్జ్‌ని కలిశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేశా, కాంగ్రెస్ పార్టీకి లాయల్‌గా ఉంటున్నా? కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వండి? పార్టీకి అక్కరకు వస్తానని మనసులో మాట చెప్పేశారట. ఈ క్రమంలోనే? మరో ఎమ్మెల్సీ? విజయశాంతి కూడా మీనాక్షి నటరాజన్‌ను కలిశారు. 15 నిమిషాలు ఇద్దరూ భేటీ అయ్యారు. బీసీ,.. మహిళా కోటాలో తన పేరును మంత్రి పదవికి సిఫార్సు చేయాలని మీనాక్షిని విజయశాంతి కోరినట్టు తెలిసింది. వారం క్రితం.. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలంతా ఇన్చార్జ్‌ని కలిశారు. తమ జనాభా లెక్క ప్రకారం? ఇప్పుడు ఖాళీ ఉన్న ఆరు మంత్రి పదవుల్లో ఒకటి మాదిగలకు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో మీనాక్షికి లెటర్ ఇవ్వడంతోపాటు ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీ వెళ్ళి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేని కలిశారు. ఇలా? వీళ్లందరిదీ ఒకటే ఆలోచగా చెప్పుకుంటున్నారు.అధిష్టానం ఎలాగూ కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తోంది. వస్తే వచ్చింది? పోతే పోయింది? మనం కూడా ఓ ట్రయల్ వేస్తే? తప్పు లేదుకదాఅన్నదే ఎక్కువ మంది - మిగతా3లో

# త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు



- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలి
- వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ఏపీ సీఎం చంద్రబాబు
- పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ
- హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులు అనుసంధానం

అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర సంపదగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సీఎం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాదికి 4 పోర్టులు, 4 హార్బర్లు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్టు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని సీఎం ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తికాగా.. వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. రామాయ పట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటిదశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్‌వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. - మిగతా3లో

# వ్యాపారవేత్తలుగా కుల వృత్తుదారులు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**ఆదరణ-3 కింద అధునాతన పరికరాల అందజేత**

**కుట్టు శిక్షణతో మహిళలకు ఆర్థిక భరోసా**

**శిక్షణా కేంద్రాలను తరుచూ సందర్శించండి**

**ఈడీలకు మంత్రి సవిత ఆదేశం**



అంకుశం ప్రతినిధిఅమరావతి : జూన్ 3

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వము చేయని విధంగా చంద్రన్న నాయకత్వంలోకుల వృత్తుదారులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగా మూడో విడత ఆదరణ పథకం కింద అధునాతన పరికరాలు అందివ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి - మిగతా2లో

# ఇళ్ల స్థలాలు కోసం కదం తొక్కిన పేదలు...

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు.....**

**హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం...**

**సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు, పవన్ తుంగలో తొక్కారు...**

**ఇది ఆరంభం మాత్రమే హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం...**

**ఇళ్ల స్థలాలు కోసం చేపట్టిన ధర్నాలో స్పష్టం చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ**







అంకుశం ప్రతినిధి విజయవాడ జూన్ 3

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నేరవేర్చాలని నిరుపేదలు కదిలారు. గూడు లేక నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడంలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారుతమ గోడును వెలబుచ్చేందుకు రోడ్డెక్కి రాష్ట్ల వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల - మిగతా2లో

# నడిరోడ్డుపై కొట్టే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు?

అంకుశం ప్రత్యేక ప్రతినిధి తెనాలి


రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అదుపు తప్పిందని.. పోలీస్ వ్యవస్థ దిగజారి పోయిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెనాలిలో పర్యటించిన ఆయన.. పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను పరామర్శించిన - మిగతా3లో



# వెన్నుపోటు దినం జయప్రదం చేయండి

-మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 03:** రాష్ట్రంలో సైతాన్ల పాలన కు వ్యతిరేకంగా పోరాడుదాం అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పందలపాకలో వెన్నుపోటు దినం పోస్టర్ని ఆవిష్కరించిన డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి పార్టీ నాయకులు వై ఎస్ ఆర్ సి పి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్సీపి జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, సైతాన్ల పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడదాం అని అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బిక్కవోలు మండలం పందలపాకలో వెన్నుపోటు దినం పార్టీ పోస్టర్ ను సోమవారం డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ గత సంవత్సరం జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయని ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నమ్మి ప్రజలు కూటమికి పట్టం కట్టారని అయితే అందుకు వ్యతిరేకంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రతిపక్ష వైసిపి కార్యకర్తలపై నాయకులు పై కక్ష సాధింపు చర్యలతోనే సంవత్సర కాలం గడిపారని ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు నాయకులు భౌతికంగా దాడులు జరిపారని చివరికి నాపై కూడా పెదపూడిలో అత్యాయత్నానికి పాల్పడ్డారని,కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే గతజూన్ 4నే ఈ రాష్ట్రంలో సైతాన్ లు పాలనలోకి వచ్చినట్టు అయిందని సంవత్సర కాలంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచింది కూటమిప్రభుత్వమని సూపర్ సిక్స్అమలు చేయలేని ప్రభుత్వ పాలన నిరసిస్తూ జూన్ 4 బుధవారం వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని రాష్ట్రం తో పాటు అనపర్తి నియోజకవర్గం లో కూడా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు అనపర్తిలో పార్టీ కార్యాలయంలో ప్రారంభమై స్థానిక మండల కార్యాలయాల్లో అధికారులకు వినతి పత్రం ఇవ్వడంతో ముగిస్తుందని పెద్ద నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కూటమి పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తి హరిప్రసాదరెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు), సత్తి నాగిరెడ్డి (రాజాగారు)(స్టేట్ మార్కెట్ మాజీ డైరెక్టర్), పోతుల ప్రసాదరెడ్డి (బిక్కవోలు మండల కన్వీనర్), గండికోట వీర భద్రం గారు(రంగాపురం సర్పంచ్), గండికోట అప్పారావు, బొడ్డు ముత్యాలరావు(రాష్ట్ర బూత్ కమిటీ విభాగం సెక్రటరీ), కిలపర్తి సత్యనారాయణ (మాజీ ఎంపీటీసీ, మాజీ జెడ్పిటిసి), కర్రి సతీష్ (ఎంపీటీసీ సభ్యులు),పాలచర్ల అబ్బు, పడాల సుబ్బారెడ్డి,పడాల రామారెడ్డి, తమలంపూడి దుర్గారెడ్డి, నందికేశ్వరరావు , మాడెం వీరాజు, గండి వాసు, నల్లమిల్లి సుబ్బారెడ్డి, పడాల కృష్ణా రెడ్డి, మల్లిడి సౌదారరెడ్డి, బండారు గణేష్,బొడ్డుఆనంద్, కేశవ,కర్రి ఇజ్రాయెల్ రెడ్డి, బొడ్డు వెంకట శ్రీను,యాసలపు శ్రీను, ఆదిరెడ్డి అన్నవరం, మచ్చ రాజు, టి.వెంకటేష్, తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం





ఎంపి కేశినేని శివనాథ్

58వ డివిజన్ లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి బీటీ రోడ్లలకు శంకుస్థాపన

**అంకుశం ప్రతినిధి విజయవాడ : జూన్ 3:** ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయయుడు నాయకత్వంలో రాష్ట్రంలో రహదారులు అభివృద్ధికి నోచుకుంటున్నాయని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లో పలు రోడ్లకు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి శంకుస్థాపన చేశారు. తోటవారి వీధి 9వ లైన్ లో భరతమాత కాలనీ మెయిన్ రోడ్డు, నందమూరి నగర్ పీనల్ చర్చి రోడ్డు, ఇందిరా నాయక్ నగర్ నుండి రాజరాజేశ్వరి పేటకు కోటి డబ్బై రెండు లక్షల నిధులతో బీటీ రోడ్లు మంజూరు కావటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుతో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా వుండటంతోపాటు అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తున్నారని కొనియాడారు. దేశంలోనే రాష్ట్రాన్ని ఉత్తమ రాష్ట్రంగా తీర్చి దిద్ది అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేలా ఎన్డీయే కూటమి పాలన సాగుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే బొండా ఉమా కృషిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లోను ప్రజా సమస్యలపై సంపూర్ణ అవగాహన తనకు ఉందన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు పిరియ జగధాంబ, ఎరుబోతు శ్రావణి, సముద్రాల చంద్రశేఖర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్రంలో జగన్ రెడ్డి.. రాప్తాడులో ప్రకాష్ రెడ్డికి మించిన వెన్నుపోటుదారులు లేరు

ఓట్లు వేసిన పాపానికి ఐదేళ్లు నరకం చూపారు

ఇప్పుడు ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేస్తున్నారు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 3:** రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు.


**కార్యకర్తలకు, ప్రజలకు వెన్నుపోటుదారుడు ప్రకాష్ రెడ్డే**

2019ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి ఏడ్చిన ఏడుపులు చూసి ప్రజలు ఓట్లు వేస్తే.. అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా.. కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని కాజేసిన తోపు ప్రకాష్ రెడ్డి.. ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డిని చంపాలను - కున్నారంటూ నోటికొచ్చింది మాట్లాడుతూ పార్టీలో ఇప్పుడు సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి గురించి వాస్తవాలు చెప్పాలంటే.. సొంత పార్టీ కార్యకర్తలను అడిగితే అన్ని వివరాలు చెబుతారన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరు తెస్తానంటూ ప్రగల్భాలు పలికి.. కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడా తీయని వెన్నుపోటు దారుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తుంటే.. గ్రామాల్లోకి వెళ్లి రైతుల్ని రెచ్చగొడుతున్నారన్నారు. ఈ ప్రాంతానికి కరవు వస్తుందంటూ పైశాచికంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెల్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు. టీడీపీ హయాంలో రోడ్లు మంజూరైతే.. కమీషన్ల కోసం పనులు చేయకుండా అడ్డుకున్న వెన్నుపోటుదారుడు కూడా ప్రకాష్ రెడ్డేనన్నారు. ఇలాంటి వ్యక్తి నోటి నుంచి వెన్నుపోటు అనే మాట రావడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే సునీత అన్నారు...



## ధర్మవరం బాలికల జూనియర్ కాలేజీ
# తనిఖీ చేసిన డి ఐ వి ఓ సయ్యద్ మౌలా....

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 3:** ధర్మవరం బాలికల జూనియర్ కాలేజీ ని మంగళవారం జిల్లా డి ఐ వివో తనిఖీ చేసారు. ఆయన కు ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్,అధ్యాపకులు మహాలక్ష్మి, హాజీ పీరా పెద్దన్న, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ధర్మవరం బాలికల జూనియర్ కళాశాల రికార్డులను పరిశీలించారు. కళాశాల హాజరు శాతం, నిర్వహణ, విద్యార్థినిల క్రమశిక్షణ బాగుందని ప్రశంసలు అందించారు.



## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి ఇంటికి వెళ్ళి రేషన్ అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 03:** అనపర్తి మండలం కొప్పవరం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు ఇంటి ఇంటికి వెళ్ళి రేషన్ అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. రాష్ట్రంలో రేషన్ షాప్స్ పునఃరుద్ధరణ చేసిన సందర్భంగా కూటమి నాయకులు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల నాయకులు, కొప్పవరం గ్రామ ఎన్ డి ఏ నాయకులు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల, కొప్పవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం పైఆరాతీసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 03:** రంగంపేట మండలం వడిశలేరు గ్రామ పరిధిలో ఎడిపి రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం నియోజకవర్గాలకు చెందిన ఐదుగురు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈరోజు సంఘటన స్థలానికి వెళ్ళి ప్రమాదం జరిగిన తీరును పోలీసు వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. మృతి చెందిన ఐదుగురు కుటుంబాలకు సంతాపం తెలియచేసి, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈకార్యక్రమంలో రంగంపేట మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నశేష వాహనంపై గోవిందరాజస్వామి చిద్విలాసం





**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 3:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం స్వామివారు దేవేరులతో కలసి చిన్నశేష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 7.00 గంటలకు వాహనసేవ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు మాడ వీధుల్లో ఊరేగిన స్వామివారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. వాహనసేవ ముందు భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. కైవల్య జ్ఞాన ప్రాప్తిలో కుండలినీశక్తి జాగృతం అత్యంత ఉత్కృష్టమైనది. ఈ కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీశక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం. చిన్నశేష వాహనం "వాసుకి" గాను భావించవచ్చును. శ్రీవైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం %-% శేషవాహనం ఈ శేషశేషి భావాన్ని సూచిస్తున్నది. చిన్నశేష వాహనాన్ని సందర్శించిన భక్తులకు కుండలినీ యోగసిద్ధిఫలం లభిస్తుంది. కాగా సాయంత్రం 5.30 - 06.00 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ జరగనుంది. రాత్రి 7.00 గంటల నుండి 9.00గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థ్యం ఉంది. 'సో హం' భావం కలిగిన భక్తులలో అహంభావం తొలగించి 'దాసోహం' అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెదజీయంగార్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్.శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఏవీఎస్వో మోహన్ రెడ్డి, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.